క్లుప్తంగా

కులాల మధ్య చిచ్చుపెడుతున్న కాంగ్రెస్

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గం తొమ్మిది సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజల మధ్య అంతరాన్ని పెంచే విధంగా కుట్రలు చేస్తుందని ఓయూ ఉద్యమకారుడు మర్రి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టే కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండు పర్యాయాలుగా గాదరి కిషోర్‌కుమార్ గెలిచి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో సమర్థంగా అమలు చేశారని అన్నారు.

బీఆర్‌ఎస్‌కు ఓటేసి అభివృద్ధిని కొనసాగించాలి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గ ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

చిరంజీవిని కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి సామేలు

మోత్కూరు/అడ్డగూడూరు : అడ్డగూడూరు మండలంలోని కొండంపేట గ్రామంలో టీపీసీసీ నాయకుడు ఇటికాల చిరంజీవిని శనివారం కాంగ్రెస్ తుంగతుర్తి అభ్యర్థి మందుల సామేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తరుపున ఇటిక్యాల చిరంజీవి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నాకు సహకరించి నామినేషన్ ఉపసంహరణ చేసుకుంటానని చిరంజీవి హామీ ఇచ్చారని తెలిపారు. ఆయన వెంట అడ్డగూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోలబోయిన లింగయ్య, మోత్కూరు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు రాచకొండ రమేష్, పర్రెపాటి యుగేంధర్, కందుకూరి అంబేద్కర్, వేల్పుల రమేష్, పొన్నాల సృజన్, జోజి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

అడ్డగూడూరు : కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని డి.రేపాక గ్రామంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ చేపట్టిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్‌ఎస్ మండల నాయకులు శ్రీరాముల అయోధ్య, నాయకులు కంచర్ల చలపతిరెడ్డి, రేపాక గ్రామ అధ్యక్షుడు కన్న వీరన్న, మోహన్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేయాలి

- ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

బొమ్మలరామారం : తెలంగాణ ప్రజలను హరిగోస పెట్టిన కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేయాలని ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఫక్కీరుగూడెం, మేడిపల్లి, మైలారం, మైలారం తండా, తిర్మలగిరి, ఖాజీపేట్, యావపూర్, గద్దరాళ్ల తండా, కంచల్‌తండా, బండకాడిపల్లి, కాండ్లకుంటతండా, గోవింద్ తండా, వాలుతండా గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతు బంధు ఇచ్చి రైతులను భిక్షగాళ్లను చేశారంటున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏం ముఖం పెట్టుకొని ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగానికి 3గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలెవ్వరు నమ్మవద్దన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపడానికి సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. మరో సారీ ఎమ్మెల్యేగా గెలిపించి మరింత అభివృద్ధిని స్వాగతించాలన్నారు. మూడో సారీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో యాసంగిలో గతంలో 26వేల ఎకరాల వరి సాగయ్యేది కేసీఆర్ సంకల్పంతోనే నేడు 2లక్షల 17వేల ఎకరాలలో వరి సాగవుతుందన్నారు. కార్యక్రమంలో కల్లూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్, మార్కెట్ వైస్‌చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్‌నర్సింహ, గుర్రాల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ అనిత ఈశ్వర్ గౌడ్, బోయిని లతనర్సింహులు, దామోదర్‌గౌడ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : ప్రచారంలో మాట్లాడుతున్న ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత



బొమ్మలరామారం : ఎన్నికల ప్రచారరథంపై చిన్నారులతో గొంగిడి సునీత

గొంగిడి సునీతను గెలిపించాలి

గుండాల : ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని వెల్మజాల గ్రామంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత కూతుళ్లు అంజని, హర్షితలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, సర్పంచ్ సంగి బాలకృష్ణ, మాజీ సర్పంచ్ దాచ ప్రసాద్, బబ్బూరి సుధాకర్, కొమ్మగల్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి కోసం కూతురి ప్రచారం

యాదగిరిగుట్ట : ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని కోరుతూ ఆమె కుమార్తె అంజనీ మున్సిపాలిటీలోని 10వ వార్డులో శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెడుతూ, సంక్షేమ పథకాలను వివరిస్తూ తన తల్లి సునీతకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్లు ఆవుల మమత, గౌళికార్ అరుణ, పట్టణ అధ్యక్షురాలు సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి తదితరులున్నారు.

కేంద్ర పథకాలే గెలుపునకు దోహదపడతాయి

- భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

వలిగొండ: పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే బీజేపీ అభ్యర్థుల గెలుపునకు దోహదపడతాయని భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శనివారం వలిగొండ మండలంలోని ముద్దాపురం, చిత్తపురం, గోపారాజుపల్లి, వెంకటాపురం, వేములకొండ, గురునాద్‌పెల్లి, లోతుకుంట, నరసాయగూడెం, అరూర్, జంగారెడ్డిపల్లె, ఎం తుర్కపల్లి, మొగిలిపాక గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే వలిగొండ మండలాన్ని హెచ్‌ఎండీఏ పరిధిలోకి తీసుకువస్తానన్నారు. సొంత నిధులతో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో సీఎన్ రెడ్డి, పనుమటి జగన్మోహన్ రెడ్డి, ఏలె చంద్రశేఖర్, రాచకొండ కృష్ణ, చిట్టెడి అభితేజ్ రెడ్డి, నాగెల్లి సుధాకర్, మారోజు అనిల్ కుమార్, డోగిపర్తి సంతోష్, నర్సింహ రెడ్డి, ఉపేందర్ యాదవ్, కొత్త రాంచంద్రం, ఓర్సు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

అభివృద్ధిని చూసి గెలిపించాలి

రామన్నపేట : సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ నకిరేకల్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకుడు చెరుకు సుధాకర్ మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ బడుగులను రాజకీయంగా అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మండల కేంద్రంతో పాటు మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు శనివారం నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగయ్య సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోతరాజు సాయి, బుర్ర శ్రీశైలం, బందెల రాములు, సాల్వేరు అశోక్, గుర్జాల రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేదలను ధనికులను చేయడమే ధ్యేయం



భూదాన్‌పోచంపల్లి : పార్టీలో చేరిన వారితో బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

- భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పేదలు, దళితులను ధనికులను చేయడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంపద సృష్టించి అందరికి పంచుతున్నారని అన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. బీఆర్‌ఎస్ హయాంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైయినేజీలు, శ్మశాన వాటికలు, డంపింగ్‌యార్డులు, రైతు వేదికలు, ప్రకృతివనాలను ఏర్పాటు చేసి పల్లెలను అభివృద్ధి చేశామని అన్నారు. ప్రజలంతా ఆలోచన చేసి బీఆర్‌ఎస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలు..

మండలంలోని ఆయా గ్రామాల్లో 200మంది యువకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే పోచంపల్లిలో బేడ బుడిగ జంగాల మండల అధ్యక్షుడు రెవెల్లి యాదయ్యతో పాటు 70మంది నాయకులు, ఈగల్, బేస్‌బాల్ క్రికెట్ టీమ్‌లకు చెందిన 60మంది పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, తడక రమేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, రావుల శ్రీదేవి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

శేఖర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

వలిగొండ : భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనిత కోరారు. శనివారం మండలంలోని అరూర్, జంగారెడ్డిపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచులు చిట్టెడి జయమ్మ జనార్దన్‌రెడ్డి, శివరాత్రి ఎల్లమ్మ, చిట్టెడి వెంకట్ రాంరెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమత, మర్రి వెంకటేశం, బాల్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : డప్పు వాయిస్తున్న శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి

భువనగిరి : పట్టణంలోని 10, 26వ వార్డుల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కుమార్తె పైళ్ల మన్వితారెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య, కంచర్ల నిర్మల, శ్రీధర్‌రెడ్డి, బింగి నరేష్, క్రాంతి, నర్సింగ్‌రావు, అఖిల్, పెంట నితీష్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని నందనం గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం బీఆర్‌ఎస్ నుంచి పొవ్వానం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, మోలుగు లక్ష్మయ్య, మట్ట శంకర్‌బాబు, బొడిగే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ హామీలు అమలు చేస్తాం

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తామని ఆ పార్టీ భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల నుంచి కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేసిందని ఆరోపించారు. అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అంతకుముందు వివిధ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం రాయగిరిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదేవిధంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి భువనగిరి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు మహ్మద్ అవైజ్‌చిస్తీ, నాయకులు ప్రమోద్‌కుమార్, రవికుమార్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

భువనగిరిరూరల్ : మండలంలోని చీమలకొండూరు గ్రామసర్పంచ్ జీలుగు కవిత సతీష్‌పవన్, ఉపసర్పంచ్ పల్లెర్ల నర్సింహతో పాటు ఆరుగురు వార్డుసభ్యులు శనివారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సమక్షంలో భువనగిరిలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తంగలపల్లి రవికుమార్, చిక్కుల వెంకటేష్, మంగ ప్రవీణ్, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కుంభం'ను అధిక మెజార్టీతో గెలిపించాలి

భూదాన్‌పోచంపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వంకమామిడి, దంతూర్ గ్రామాల్లో కుంభంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం దంతూర్ గ్రామానికి చెందిన 100మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కుంభం అల్లుడు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, సర్పంచ్ బొడిగె శంకరయ్య, ఉపసర్పంచులు జింక జంగయ్య, బోదాసు శ్రీను, మచ్చ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరిటౌన్ : రాయగిరిలో ఇంటింటికి వెళ్లి గ్యారంటీ పథకాలను వివరిస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిక

వలిగొండ: మండలంలోని ముద్దాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు శనివారం భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, రవి, నర్సింహారెడ్డి, మీసాల ముత్యాలు, కందాటి మల్లారెడ్డి, మీసాల నర్సింహ, మంద మశ్చగిరి, మంద ముత్తయ్య, బండ లింగస్వామి, నర్సింహ, బత్తుల భిక్షం, స్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

ఆత్మకూరు(ఎం) : బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనువాస్ అన్నారు. శనివారం మండలంలోని రహీంఖాన్‌పేట, పోతిరెడ్డిపల్లె, మొరిపిరాల, కప్రాయపల్లి, పారుపల్లి, ఆత్మకూరు(ఎం), సింగారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బలి ఇంద్రారెడ్డి, బొట్టు కృష్ణయ్య, మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, సత్యనారాయణ, అనిత, చైతన్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలు రాయండి

సాక్షి,యాదాద్రి : ఎన్నికల సందర్భంగా రాసే వార్తల్లో వాస్తవాలు రాయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. శనివారం భువనగిరిలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడిచిన 10 సంవత్సరాలుగా జర్నలిస్టులు అందించిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికోసం చేసిన సేవలను పాత్రికేయులు గుర్తించాలన్నారు. తాను ఎక్కడైనా తప్పు చేస్తే వార్తలు రాయాలని, అవాస్తవాలు మాత్రం రాయవద్దని కోరారు.

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు చేరుకూరి వీరాంజనేయులు, మిట్ట అజయ్, కోల రాము, ఎండీ షఫీక్, యువజన నాయకులు గౌళికార్ రవి, శ్రావణ్, బేతి రవికుమార్, శివరాత్రి అనిల్, ఆటో కార్మికులు గుండు సంతోష్, నాగరాజు, కన్నయ్య, ప్రసాద్, ఆలేరు మండలం టంగుటూరు రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభం సోమిరెడ్డి, కట్ట మోహన్ రెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కురుమ సంఘం నాయకులు బండి సత్యనారాయణ, జన్నె కృష్ణ, బండి మల్లేష్, జూకంటి జహంగీర్, మరాటి పెద్దులు, తుర్కపల్లి నుంచి కాంగ్రెస్ నాయకులు కోట ఉప్పలయ్య, కోట కనకరాజు, గడ్డమీది వంశీ, బిచ్చాల ఆంజనేయులు తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్, ఉపసర్పంచ్ నీల రామన్న, ఏఎంసీ డైరెక్టర్ ఎగ్గిడి అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు ఎలగందుల వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కల్లెపు శ్రావణ్, పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, యాకూబ్, జిల్లా నాయకులు చామల ఉదయ్ చందర్‌రెడ్డి, గట్టు తెజస్వీ నిఖిల్ తదితరులున్నారు.



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

టపాసులు అమ్ముతున్నారా.. జాగ్రత్త!

- అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉండాలి
- దుకాణాల నిర్వాహకులకు అవగాహన
- జిల్లాలో 30 షాపులకు అనుమతి

భువనగిరి : దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణాల నిర్వాహకులకు అగ్నిమాపకశాఖ అధికారులు సలహాలు, సూచనలు చేస్తున్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకునేలా, ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం జిల్లాలో టపాసుల విక్రయ కేంద్రాలు భువనగిరితో పాటు యాదగిరిగుట్ట, చౌటుప్పల్, ఆలేరు, పోచంపల్లి, మోత్కూర్, రాజాపేటతో పాటు అనాధికారికంగా ఇతర ప్రాంతాల్లో టపాసులు విక్రయిస్తున్నారు. ఈ కేంద్రాలు ఎక్కువగా పట్టణ శివారు ప్రాంతాలతో పాటు నివాసాలు లేని ప్రదేశంలో ఏర్పాటు చేశారు.

కేంద్రాల వద్ద విక్రయదారుల ఏర్పాట్లు..

టపాసుల విక్రయదారులకు అగ్నిమాపక శాఖ అధికారులు కల్పించిన అవగాహన ప్రకారం ప్రతి విక్రయ కేంద్రం వద్ద రెండు డ్రమ్ముల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక, నాలుగు అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకున్నారు. మంటలను ఎలా ఆర్పేయాలో ఇప్పటికే దుకాణదారులకు సూచనలు చేశారు. ప్రతి దుకాణం కేంద్రాల మధ్య మూడు మీటర్ల మేర దూరం ఉండేలా చర్యలు తీసుకున్నారు.



భువనగిరిలో టపాసులు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

ప్రారంభమైన టపాసుల విక్రయాలు..

నేడు దీపావళి పండుగ ఉండటంతో రెండు రోజుల ముందు నుంచే టపాసుల విక్రయాల కేంద్రాల వద్ద కొనుగోళ్లదారులతో సందడి నెలకొంది. దీపావళి ఆదివారంతో పాటు సోమవారం కూడా జరుపుకునే అవకాశం ఉన్నందున విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.

లీకేజీతో అవస్థలు



రాజాపేటలోని శ్రీసరస్వతి కళాశాల వద్ద పైప్‌లైన్ లీకేజీతో బురదమయంగా రహదారి

రాజాపేట: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి కళాశాల ప్రాంగణంలో ప్రధాన రహదారి పక్కనే మంచినీటి పైపులైన్ లీకేజీ అయింది. దీంతో మురుగు చేరి తాగునీరు కలుషితమవుతోంది. బాటసారులు కాలనీవెంట నడవాలంటే బురదతో ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది స్పందించి లీకేజీని సరిచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అభ్యర్థులు ఎదురైన వేళ..



ఆత్మకూరు (ఎం) : మండలంలోని టి.రేపాకలో బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనువాస్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య టి.రేపాకకు ప్రచారం నిర్వహించడానికి ఎదురుగా వచ్చారు. దీంతో ఇరువురు అభ్యర్థులు నవ్వుల మధ్య ఒకరినొకరు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించుకున్నారు.

పాఠశాలలో దీపావళి వేడుకలు



చౌటుప్పల్ చందన స్కూల్‌లో ప్రమిదలు వెలిగిస్తున్న చిన్నారులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని చందన స్కూల్‌లో శనివారం దీపావళి వేడుకలు నిర్వహించారు. నరకాసుర ప్రతిమను దహనం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రమిదలు వెలిగించారు. టపాకాయలు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, జగదీశ్వరి, అర్చన, స్రవంతి, కవిత తదితరులున్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మర్రిగూడ : మండలంలోని ఓటర్లందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాంపల్లి సీఐ కె.నవీన్‌కుమార్ అన్నారు. శనివారం హిమాచల్‌ప్రదేశ్ ఐటీబీపీ ఫోర్స్ పోలీసులతో మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన లెంకలపల్లి, శివన్నగూడ, కుదభాక్షపల్లి, మర్రిగూడ గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.రంగారెడ్డి, సిబ్బంది వాహిద్, గణేష్, సైదులు, రమేష్ పాల్గొన్నారు.



మర్రిగూడలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

విశ్వరూప సభకు తరలిన నాయకులు

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభకు శనివారం పట్టణంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో బోయ లింగస్వామి, ఊదరి వెంకటేష్, ఆరుట్ల లింగస్వామి, ఎర్ర శంకర్, గడ్డం అశోక్, లింగస్వామి, శ్రీనివాస్, శివకుమార్, సంపత్ ఉన్నారు.

మోటకొండూర్: హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు శనివారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు పార్టీలకతీతంగా పోరాటానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. వెళ్లిన వారిలో ఆడెపు శ్రీనివాస్, పాండు, భిక్షపతి, యాదయ్య, ఆంజనేయులు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

బొమ్మలరామారం : హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు మండలం నుంచి శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో పర్రె వెంకటేష్, ఎంపీటీసీ మైలారం రామకృష్ణ, మాందాల రామస్వామి, మైలారం జంగయ్య, మైలారం సుదర్శన్, బాసారం బాబు, వట్టిపల్లి సుదర్శన్, మైలారం ఈశ్వర్, ఎల్లేష్, నర్సింహ పాల్గొన్నారు.